ఆర్టీసి కార్మికులకు రక్షణ కల్పించడం కోసం ప్రవళిక పేరుతో చట్టం తేవాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్‌లు ఈ మెయిల్ ద్వారా సోమవారం లేఖ రాశారు. ప్రయాణికురాలు బస్ నుంచి కండక్టర్ ప్రవళికను తోసేసిన ఘటనలో ఆమె మరణించారని తెలిపారు. జి ప్రవళిక పేరుతో చట్టం తెచ్చి ఆర్టీసీ కండక్టర్ / డ్రైవర్లకు విధుల సమయంలో రక్షణ కల్పించాలని కోరారు.

ప్రవళిక ఘటన ఒక్కటే కాదనీ, డ్రైవర్లు, కండక్టర్లపై దాడులు చేస్తూ కొట్టిన ఘటనలు అనేకం జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కండక్టరో, డ్రైవరో చిన్న తప్పు చేశారంటూ ఒక్క ఫోన్ కాల్ లేదా సామాజిక మాధ్యమంలో అధికారులకు సమాచారం అందితే చాలు, వెంటనే వారిపై చర్యలు యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. సిబ్బందిపైన దాడులు జరిగితే ఎందుకు సరైన పద్ధతిలో రక్షించడంలేదని కార్మికులు, వారి కుటుంబాలు ప్రశ్నిస్తున్నాయని తెలిపారు. ఇటీవల విమానాల తరహాలో కండక్టరు ప్రయాణీకులకు స్వాగతం పలుకుతూ సిబ్బంది వివరాలతోపాటు సర్వీసు వివరాలు కూడా చెప్పిస్తున్నారని వివరించారు. అదే సమయంలో ఆర్టీసి సిబ్బంది ప్రజల కోసం సేవ చేస్తున్న వారిపై దాడులు జరగకుండా చూసేందుకు, దాడి చేసిన వారిపై కఠినమైన శిక్షలు విధించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో అర్థంకాక కార్మికులు తీవ్ర మనస్థాపం చెందుతున్నారని తెలిపారు.

ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేస్తే జీవితకాలం శిక్ష అనుభవించాల్సి వస్తుందని ప్రయాణికులకు తెలిసేలా చట్టాల్లో మార్పులు చేయాలని కోరారు.

రాష్ట్రంలో మహిళల ఉచిత ప్రయాణం "మహాలక్ష్మి" పథకాన్ని ప్రభుత్వం జయప్రదంగా అమలు చేస్తున్నదని ఆర్టీసీ కార్మికులేనని తెలిపారు. మహిళా ప్రయాణీకుల సంఖ్య గణనీయంగా పెరిగిందనీ, 68 శాతం వారే ఉన్నారని పేర్కొన్నారు. పెరిగిన ప్రయాణ అవసరాల మేరకు బస్సులను పెంచడం లేదని తెలిపారు. ప్రయాణంలో వచ్చే బాధ, కోపం ఆర్టీసీ సిబ్బందిపై చూపెడుతున్నారనీ, వారిపైన దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం నేపథ్యంలో అవసరమైన మేరకు బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. అన్ని రూట్లలో శాస్త్రీయ పద్ధతిలో రూట్ సర్వే చేసి సరైన రన్నింగ్ సమయాన్ని ఇవ్వాలని కోరారు. సిబ్బంది భోజనం / టిఫిన్ తదితర అవసరాల కోసం ఇచ్చిన సమయం ప్రయాణీకులకు తెలిసేలా బస్‌లో ప్రకటించాలని సూచించారు. ఆర్టీసీలో ఉన్న ఖాళీలన్నింటిని వెంటనే భర్తీ చేసి, కార్మికులపై పనిభారం, ఒత్తిడిని తగ్గించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త డిపోలు ఏర్పాటు చేయాలనీ, అన్ని గ్రామీణ ప్రాంతాల్లో సరైన ఫ్రీక్వెన్సీతో బస్సులను నడపాలని సూచించారు. అన్ని జిల్లాల్లోనూ మండల కేంద్రాల ప్రాతిపదికన ఎక్కువ ఫ్రీక్వెన్సీతో నడిపించేలా బస్సులను సమకూర్చాలని తెలిపారు. ప్రజల అవసరాల మేరకు డీజిల్ బస్సులనే కొని ఆపరేట్ చేసేలా నిధులు కేటాయించాలని పేర్కొన్నారు.ఆర్టీసీ సిబ్బందికి ఉద్యోగ భద్రతతోపాటు ఉద్యోగం చేస్తున్న సమయంలో కూడా భద్రత కల్పించాలని తెలిపారు.

సదర్ సమ్మేళనంలో కుప్పకూలిన విద్యార్థి

- దున్నపోతును ఆడిస్తుండగా స్టేజిపైనే మృతి



నవతెలంగాణ-హయత్‌నగర్

సదర్ సమ్మేళనంలో దున్నపోతును ఆడిస్తుండగా ఓ ఇంటర్ విద్యార్థి స్టేజిపైనే ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణం కోల్పోయాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగింది. ఇన్‌స్పెక్టర్ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్‌కు చెందిన భవాని శంకర్(16) హయత్‌నగర్‌లోని కోహెడ నారాయణ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. దీపావళి సందర్భంగా ప్రతి ఏటా మన్సూరాబాద్ చౌరస్తాలో నిర్వహించే సదర్ సమ్మేళనాన్ని ఈ ఏడాది ఆల్ ఇండియా యాదవ మహాసభ ఉపాధ్యక్షులు పోచబోయిన గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భవాని శంకర్ దున్నపోతును స్టేజిపైకి తీసుకొచ్చి ఆడిస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: లెవెల్-3, వాక్‌హార్డ్‌ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, (బంద్ర ఈస్ట్), ముంబయి-400051; Tel: 022 4241 0400 , 022 4060 3100; Website: http://www.shriramfinance.in./auction
బ్రాంచి ఆఫీసు చిరునామా: ఇ.నం.3-6-629, 1వ అంతస్తు, భూపాల్ రెడ్డి కాంప్లెక్స్, స్ట్రీట్ నం.8, హిమాయత్‌నగర్, హైదరాబాద్.

అమ్మకంకు సంబంధించి రుణగ్రహీతకు సమాచార ప్రకటన (30 రోజుల ప్రకటన)సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8(6).

టు:
1) **మధం శెట్టి అనిల్ కుమార్, తండ్రి శ్రీనివాస్ ఎం.** వయసు: 51 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇ.నం.7-1-170, మారుతి వీధి, సికింద్రాబాద్-500003, బిజినెస్ ఆఫ్: యజమాని: మెసర్స్ గుర్రు సాయి హొటల్ బాయ్స్ & మెన్స్ పేయింగ్ గెస్ట్, 7-1-20 నుండి 23, బండిమెట్, సికింద్రాబాద్-500003, 9390909099.
2) **మధం శెట్టి రూపిక, భర్త ఎం. అనిల్ కుమార్,** వయసు: 50 సం॥లు, వృత్తి: గృహిణి. నివాసం: ఇ.నం.7-1-170, మారుతి వీధి, సికింద్రాబాద్-500003, 930909099.
3) **సూరంపల్లి యాదగిరి, తండ్రి రాములు యు,** వయసు: 54 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: చిరునామా-1: ఇ.నం.: 7-1-251, మారుతి వీధి, సికింద్రాబాద్-500003, చిరునామా-2: 3-3-709, జనరల్ బాజారు. సికింద్రాబాద్-500003, 9440559778.

విషయం: ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు గల బకాయిల రియలైజేషన్ కొరకు **హెచ్ఎంవైటిఎన్‌టిఎఫ్1803270004 ఖాతాలో మధంశెట్టి అనిల్ కుమార్ (రుణగ్రహీత/ హామీదారు)**కు చెందిన ఆస్తి అమ్మకం.**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, హిమాయత్‌నగర్-బ్రాంచి,** ది సెక్యూర్డ్ క్రెడిటర్, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద తేది: **24.11.2022** నాటి డిమాండ్ నోటీసు జారీకారణంగా, దానిలో సూచించిన కాలవ్యవధిలోగా **రూ. 1,69,12,983/- (రూపాయలు ఒక కోటి అరవై తొమ్మిది లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల ఎనభై మూడు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. నిర్ణీత సమయంలోగా సదరు నోటీసుకు మీరు స్పందించక చెల్లించుటలో విఫలం చెందియున్నందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదవబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద స్థిరాస్తిని అధీకృత అధికారి **11.03.2023 న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.** మరియు తరువాత **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, ఆస్తిని **07.03.2026 న భౌతికంగా స్వాధీనంచేసుకున్నారు.** సెక్యూర్డ్ అసెట్‌ను స్వాధీనంచేసుకున్నప్పటికీ, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు బాకీయున్న మొత్తాలను చెల్లించలేదు. ఇట్టి పరిస్థితుల్లో, ఈ ప్రకటన స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా దిగువ పేర్కొనబడిన ఆస్తిని ఆన్‌లైన్ విధానంలో విక్రయించుటకు ఆవశ్యకత ఏర్పడింది. ఇ-వేలం తేదీ& సమయంతోపాటు ఆస్తి యొక్క రిజర్వు ధరతో మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరాలు, దేనిలోనైతే ఇ-వేలం నిర్వహించబడుటను మీకు విడిగా తెలియజేయబడుతుంది.

కావున, ఒకవేళ మీరు అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌చే వెచ్చించిన వ్యయాలు, తగిన వడ్డీ, ఖర్చులు, చార్జీలుతోపాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు బాకీయున్న మొత్తాలను చెల్లించినట్లైతే, ఆస్తి అమ్మకం కొరకు ఏదేని తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టం యొక్క సెక్షన్ 13(8)లో చూపిన మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చును.

ఆస్తి యొక్క షెడ్యూలు: సికింద్రాబాద్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు ఫైల్ పై డాక్యుమెంట్ నం. **630/2018** గా రిజిస్టరైన తేది **28.03.2018** నాటి తాకట్టు డీడ్, **మధంశెట్టి అనిల్ కుమార్** పేరున తాకట్టుపెట్టబడినది. మారుతి వీధి, బడిమెట్, సికింద్రాబాద్ వద్దగల (గ్రౌండ్ & మొదటి అంతస్తులుగలిగియున్న) 1952చ.అ.ల విస్తీర్ణంతో నిర్మాణంతో 245చ.గ.ల విస్తీర్ణపు పాత ఇ.నం.4810 & 4811, కొత్త ఎంసిహెచ్ నం.లు 7-1-178 నుండి 7-1-181 లో ల్యాండ్ యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: తూర్పు వైపు: ఇ.నం.7-1-175, 176, 177, పడమర వైపు: ఇ.నం.7-1-259, పొరుగువారి ఇల్లు& ల్యాండ్, ఉత్తరం వైపు: ఇ.నం.4808 (పాత), 7-1-173, 174(కొత్త), దక్షిణం వైపు: రోడ్డు.

గమనిక: ఇది తెలియజేయబడుచున్నది ఏమనగా, "ఎస్‌సిఎల్‌టి, చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" అనునది, "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనమైనది. అదే విధంగా పేరు మార్పుదలకు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ తేదీ: 30.11.2022 ఆధారంగా 30.11.2022 నుండి వర్తిస్తూ "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది.

తేది: 05.11.2026, ప్రదేశం: సికింద్రాబాద్.

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పండుగ పూట వరుస అగ్ని ప్రమాదాలు

- ఉక్కిరిబిక్కిరైన హైదరాబాద్ వాసులు
- ఎగసిపడిన మంటలు..కమ్ముకున్న పొగ
- బయటకు పరుగులు తీసిన జనం
- ప్రమాదాలకు బాణాసంచా నిప్పురవ్వలే కారణం!
- వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు





నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓవైపు దీపావళి టపాసుల మోత.. మరోవైపు అకస్మాత్తుగా ఎగసిపడిన అగ్నికీలలు.. దట్టమైన పొగతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు.. ప్రాణం అరచేతిలో పెట్టుకుని ఇండ్ల నుంచి బయటకు పరుగులు.. ఇలా దీపావళి వేడుకల వేళ హైదరాబాద్ నగరం వరుస అగ్నిప్రమాదాలతో ఉలిక్కిపడింది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు నగరంలోని సుమారు పది ప్రాంతాల్లో మంటలు చెలరేగాయి. బాణసంచా నిప్పురవ్వలు రాకెట్ల రూపంలో గోదాములు, దుకాణాలు, పరిశ్రమల్లో పడటమే ప్రమాదాలకు కారణమై ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనల్లో ప్రాణనష్టం జరగకపోయినా, లక్షల రూపాయల ఆస్తినష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచనా వేశారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు రంగంలోకి దిగి మంటలను అదుపు చేశారు.

సికింద్రాబాద్ పరిధిలోని సీతాఫల్‌మండిలో దీపావళి సందర్భంగా కాల్చిన రాకెట్ బాణసంచా దుకాణంలో పడటంతో అక్కడ నిల్వ ఉంచిన టపాసులు ఒక్కసారిగా పేలిపోయాయి. భారీగా మంటలు ఎగసిపడ్డాయి. జనాలు, వాహనదారులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ఫైరింజిన్లతో మంటలను అదుపు చేసింది. కాటేదాన్‌లోని ఓ పరిశ్రమలో చెలరేగిన మంటలు క్షణాల్లో పక్కనే ఉన్న ప్లైవుడ్ పరిశ్రమకు వ్యాపించాయి. దట్టమైన నల్లటి పొగతో స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. భయంతో ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఫైరింజిన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో భారీగా ఆస్తినష్టం జరిగినట్టు సమాచారం. సదరు పరిశ్రమలకు అనుమతులు లేవని అధికారులు వెల్లడించారు. కూకట్‌పల్లి ఆస్బెస్టాస్ కాలనీలోని పేపర్ టీ కప్పులు, ప్లేట్ల తయారీ పరిశ్రమలో సోమవారం తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. అక్కడి నుంచి నెయ్యి, కుర్‌కురే, హల్దీరామ్ ఉత్పత్తుల నిల్వ గోదాములకు మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.బేగంబజార్ కోల్సావాడిలోని ఓ భవనం మొదటి అంతస్తులోనూ మంటలు చెలరేగాయి. బాణసంచా నిప్పురవ్వలు పడటంతో అక్కడ నిల్వ ఉంచిన ప్లాస్టిక్ వస్తువులకు మంటలు అంటుకున్నాయి. మూడు ఫైరింజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. జీడిమెట్ల విలేజ్‌లోని ఓ స్క్రాప్ దుకాణంలో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. చుట్టుపక్కల నివాస ప్రాంతాలు ఉండటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. రెండు ఫైరింజిన్ల సాయంతో మంటలను అదుపు చేశారు. కోఠిలోని జాంబాగ్ ప్రాంతంలోనూ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మైలార్‌దేవ్‌పల్లిలోని పారిశ్రామికవాడలో ప్లాస్టిక్ గోదాంలో చెలరేగిన మంటలు పక్కనే ఉన్న ప్లైవుడ్ గోదాంకు వ్యాపించాయి. దట్టమైన పొగతో ఆ ప్రాంతమంతా కమ్ముకుంది. ఇదే ప్రాంతంలోని ఉడంగడ్డలో మరో ప్రమాదం జరిగింది. ఓ ఈవెంట్ సామగ్రి గోదాంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఆరు ఫైరింజిన్లతో తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. బాణసంచా నిప్పురవ్వలే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. అలాగే జాంబాగ్ సిఖ్ గల్లీలోని స్వాతి మెస్ అండ్ ధాబా సమీపంలో ఉన్న ఏపీ గ్యాస్ సిలిండర్ల విడిభాగాలు, ప్లాస్టిక్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది ఫైరింజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో లక్షల రూపాయల ఆస్తినష్టం జరిగినట్టు గోదాము యాజమాన్యం తెలిపింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓ ఇంట్లో గోకుల్‌నగర్ కాలనీలో దీపావళి రోజున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కాలనీలోని రోడ్ నంబర్ 3లో అద్దె ఇంట్లో శ్రావణి నివాసముంటోంది. ఆదివారం రాత్రి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఫర్నిచర్, గృహోపకరణాలు అగ్నికి ఆహుతయ్యాయి.

డిమాండ్ నోటీసు

ఏదైతే అస్సెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ ఆ తరువాత "ఆర్సిల్" గా సూచించబడింది, దిగువ పేర్కొన్న ట్రస్టీల కొరకు, దీని సామర్థ్యంమేరకు ట్రస్టీగా వ్యవహరిస్తూ) కంపెనీల చట్టం, 1956 క్రింద ఇన్‌కార్పొరేటెడ్‌గా నెలకొల్పబడినది మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ అక్ట్, 2002 (ఇందు తదుపరి "సర్ఫసీ యాక్ట్"గా పేర్కొనబడును) యొక్క రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాతో అస్సెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీగా నమోదుచేసుకొని మరియు దిగువ పేర్కొన్న కాలం నెం.2 లో పేర్కొన్నట్లుగా ఋణగ్రహీత/సహ-రుణగ్రహీత వివిధ బ్యాంకుల నుండి ఋణం పొందియున్నారు మరియు ఏదైతే ఆర్సిల్ దిగువ పేర్కొన్న చార్టు లో పేర్కొన్న ఋణ ఖాతా నం.లకు సంబంధించి ఫైనాన్షియల్ అసెట్ చూపియున్నారు మరియు ఏదైతే ఆర్సిల్, సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 2 తో చదవగల సదరు చట్టం యొక్క విభాగం 13(2) క్రింద సంక్రమించిన అధికారాలతో చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటర్ గావింపబడినారు, కాలం నం.2 లో పేర్కొన్నట్టుగా ఋణగ్రహీత/సహ-రుణగ్రహీతలకు నోటీసులో పేర్కొన్న మొత్తం తదుపరి వడ్డీతో సహా ఈ ప్రకటన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా ఆహ్వానిస్తూ డిమాండ్ నోటీసులు జారీ చేయబడినవి కానీ నోటీసులు వివిధ కారణాల ద్వారా మీకు చేరుకోక వెనుతిరిగినవి.

ఎల్ఎనం./ ఒరిజినల్ లెండర్‌పేరు/ డిమాండ్ నోటీసు తేది/ ట్రస్ట్ పేరు	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు	08.09.2026 నాటికి పూర్తి బకాయి మొత్తాలు
ఎల్ఏఎన్ నం.:ఏహెచ్ఏ00729ఎన్, ఒరిజినల్ లెండర్ :ఇండూస్ఇండ్ బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది: 08.09.2026, ట్రస్ట్ పేరు: ఆర్సిల్-ట్రస్ట్-2025-006.	అఖిల్ గౌడ్ మారగొని / సత్యనారాయణ/ ఉమాదేవి మారగొని	రూ. 39,08,610/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల ఎనిమిది వేల ఆరు వందల పది మాత్రమే)
హామీగా భద్రపరిచిన ఆస్తి యొక్క వివరాలు: ఎల్ఐజి ఇంటి నెం. 452, కొత్త మున్సిపాల్ ఇంటి నెం. 5-9-42/452 (పిటిఐ నెం. 1010502765), పాత మున్సిపాల్ ఇంటి నెం. 9-42/452, 160 చ. గజాలు, బిల్ట్ అప్ ఏరియా 416 చ. అడుగులు, ఇది మీర్‌పేట్ గ్రామం (మౌలాలీ హౌసింగ్ స్కీం) జిహెచ్ఎంసి పరిధి, కాప్ర సర్కిల్, ఘాప్సల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో కలదు. సరిహద్దులు: ఉత్తరం: రోడ్, దక్షిణం: ఇంటి నెం. 451/ఎల్ఐజి, తూర్పు: ఇంటి నెం. 429/ఎల్ఐజి, పడమర: రోడ్డు		
ఎల్ఏఎన్ నం.:ఏహెచ్ఏ01271ఎన్, ఒరిజినల్ లెండర్ :ఇండూస్ఇండ్ బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది: 08.09.2026, ట్రస్ట్ పేరు: ఆర్సిల్-ట్రస్ట్-2025-006.	గార్లపాటి కుసుమ/గార్లపాటి కుసుమ/తలసిల ప్రదీప్ చంద్ర/ తలసిల మురళీధర రావ్/టి. పద్మావతి	రూ. 1,34,85,845/- (రూపాయలు ఒక కోటి ముప్పై నాలుగు లక్షల ఎనభై ఐదు వేల ఎనిమిది వందల నలభై ఐదు మాత్రమే)
హామీగా భద్రపరిచిన ఆస్తి యొక్క వివరాలు: సర్వే నెం.398 లోని ప్లాట్ నెం. 74లో నిర్మించిన డోర్ నెం. 5-105/1, ఆర్‌సిసి ఇల్లు, 311 చ. గజాలు, బిల్ట్ అప్ ఏరియా 1300 చ. అడుగులు, ఇది నాగారం గ్రామం మరియు గ్రామపంచాయితీ, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో కలదు. సరిహద్దులు: ఉత్తరం:ప్లాట్ నెం.77, దక్షిణం: రోడ్, తూర్పు: ప్లాట్ నెం. 73, పడమర: ప్లాట్ నెం. 75&76		
ఎల్ఏఎన్ నం.:ఏకెహెచ్00036ఎన్, ఒరిజినల్ లెండర్ :ఇండూస్ఇండ్ బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది: 08.09.2026, ట్రస్ట్ పేరు: ఆర్సిల్-ట్రస్ట్-2025-006.	శ్రీ శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్/ ప్రకాష్ రమణ రెడ్డి/ ఎం. వాణి	రూ. 46,39,400/- (రూపాయలు నలభై ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందలు మాత్రమే)
హామీగా భద్రపరిచిన ఆస్తి యొక్క వివరాలు: హైదరాబాద్, సోమాజిగూడ, ఇంటి నెం.6-3-1117/109లో వాస్సు, మారుతు సదన్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 109, విస్తీర్ణం: 1387 చదరపు అడుగులు (కామన్ ఏరియాతో కలుపుకుని) మరియు ఒక కార్ పార్కింగ్ స్థలం, విస్తీర్ణం: 100 చదరపు అడుగులు, దీనితో పాటు 3000చదరపు గజాల భూమిలో 40 చదరపు గజాల అవిభక్త వాటా భూమి కలదు. సరిహద్దులు: ఉత్తరం:కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు:ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై		
ఎల్ఏఎన్ నం.:ఏహెచ్ఏ01346ఎన్, ఒరిజినల్ లెండర్ :ఇండూస్ఇండ్ బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది: 08.09.2026, ట్రస్ట్ పేరు: ఆర్సిల్-ట్రస్ట్-2025-006.	శ్రీనివాస్ బలుసుల లక్ష్మయ్య/ బి. మాలతి	రూ. 41,08,091/- (రూపాయలు నలభై ఒక్క లక్షల ఎనిమిది వేల తొంభై ఒకటి మాత్రమే)
హామీగా భద్రపరిచిన ఆస్తి యొక్క వివరాలు: సర్వే నెం. 38/ఏ లోన నిర్మాణపు ప్లాట్ నెం. 15లో భాగం, డోర్ నెం.2-9-57/1/15 (పాత ఇంటి నెం.2-9-188/15) ఆర్‌సిసి రూఫ్ గల నివాసపు ఇల్లు, విస్తీర్ణం:170.68 చదరపు గజాలు, బిల్ట్ అప్ ఏరియా2300 చదరపు అడుగులు (గ్రౌండ్ ఫ్లోర్: 1300 చదరపు అడుగులు+ ఒకటవ అంతస్తు 1000 అడుగులు). ఇది బుర్హాన్‌గూడ, మాచ బొల్లారం గ్రామం, అల్వాల్ మున్సిపాలిటీ, మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లాలో కలదు. సరిహద్దులు: ఉత్తరం:ప్లాట్ నెం.16లో గల ఇల్లు, దక్షిణం: ప్లాట్ నెం. 15 లో భాగం, తూర్పు:ప్లాట్ నెం. 15, పడమర: రోడ్డు		
ఎల్ఏఎన్ నం.:ఏహెచ్ఏ01131ఎన్, ఒరిజినల్ లెండర్ :ఇండూస్ఇండ్ బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది: 08.09.2026, ట్రస్ట్ పేరు: ఆర్సిల్-ట్రస్ట్-2025-006.	సయ్యద్ హిసాముద్దీన్/ మసరత్ భేగం/ దస్తగిర్ హెచ్ సయ్యద్	రూ. 2,02,44,114/- (రూపాయలు రెండు కోట్ల రెండు లక్షల నలభై నాలుగు వేల ఒక్క వంద పది నాలుగు మాత్రమే)
హామీగా భద్రపరిచిన ఆస్తి యొక్క వివరాలు: ఇంటి నెం. 8-1-423/ఏ/354/ఏ (పిటిఐ నెం. 1100862868) గల ఆస్తి, విస్తీర్ణం:350 చదరపు గజాలు. ఇది షేక్‌పేట్ గ్రామము, ఎన్‌క్లేవ్ డైమాండ్ హిల్స్, హైదరాబాద్‌లో కలదు. సరిహద్దులు: ఉత్తరం:రోడ్డు, దక్షిణం: ప్రక్కవారి ఇల్లు, తూర్పు: ప్రక్కవారి ఇంటి నెం.8-1-423/ఏ/353, పడమర: ప్రక్కవారి ఇంటి నెం. 8-1-423/ఏ/354		
ఎల్ఏఎన్ నం.:ఏహెచ్ఏ00757ఎన్, ఒరిజినల్ లెండర్ :ఇండూస్ఇండ్ బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది: 08.09.2026, ట్రస్ట్ పేరు: ఆర్సిల్-ట్రస్ట్-2025-006.	విష్ణు ప్రసాద్ ఉపద్యాయ్/ మేనా బాయి ఉపద్యాయ్/ కిరణ్ దేవి ఉపద్యాయ్/ పవన్ కుమర్ ఉపద్యాయ్	రూ. 24,33,041/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల ముప్పై మూడు వేల నలభై ఒక్కటి మాత్రమే)
హామీగా భద్రపరిచిన ఆస్తి యొక్క వివరాలు: ఎంసిహెచ్ నెం. 14-3-82/1 ఇంటి ఆస్తి, విస్తీర్ణం:93.20 చదరపు గజాలు. మరియు ఎంసిహెచ్ నెం. 14-3-82/2, విస్తీర్ణం: 95. చదరపు గజాలు = మొత్తం 188.20 చదరరపు గజాలు. ఇది లక్ష్మీనారాయణ బాగ్, గోషామహల్ హౌజ్ దగ్గర, హైదరాబాద్‌లో కలదు. సరిహద్దులు: ఉత్తరం:దారి, దక్షిణం: ఇంటి నెం.14-3-82, తూర్పు:ప్రక్కవారి ఆస్తి, పడమర: రోడ్డు		

ఇందుమూలంగా ఇందు పై పేర్కొన్నట్లు రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా సదరు రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పై, ఇందు పై చూపినట్లుగా పూర్తి బకాయిలను చెల్లించవలసిందిగా వారిని కోరబడినది. సదరు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతచేత తదుపరి వడ్డీతోపాటు పూర్తి బకాయి మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందిన, ఆర్సిల్ అనునది పై వివరించినట్లుగా ఆస్తులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ కొరకు సెక్షన్ 13(4) క్రింద తగిన చర్యలు తీసుకొంటుంది మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్ మరియు చట్టం క్రింద సిఫారసుచేసిన ఇతర విధానాలలో నోటుసు బట్వాడాకు కూడా తగిన చర్యలను తీసుకొంటుంది. మీ దృష్టికి తేవడమేమనగా, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(8)లో వివరించినట్లుగా అమ్మకం విధానం ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రైవేట్ ట్రీటీ కొరకు నోటీసు ప్రచురణ తేదీకి ముందు ఏ సమయమునైనా ఆర్సిల్ ద్వారా వెచ్చించిన ఖర్చులు, చార్జీలు, వ్యయాలతోపాటు పూర్తి మొత్తాన్ని చెల్లింపుపై సదరు తాకట్టుపెట్టిన ఆస్తిని విడిపించుకోగలరు. సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(13) యొక్క నియమాలలో, మీరు ఏదేని ఇతర విధానాలలో అమ్మకం, లీజు విధానాల ద్వారా ఏదేని స్వభావంలో సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు జరుపుట మరియు/లేదా బదిలీచేయుట నుండి మీరు నిషేధింపబడినారు.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10.11.2026

సం/- అధీకృత అధికారి
అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, (దీని సామర్థ్యం మేరకు ట్రస్టీగా)

Arcil Premier ARC

అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
CIN No. L65999MH2002PLC134884, Website: www.arcil.co.in
రిజిస్టర్డ్ కార్యాలయం: ది రూబీ, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (పడమర), ముంబాయి-400028. టెలి: +91 2266581300. శాఖ చిరునామా: ఫ్లాట్ నం 207, 2వ అంతస్తు, భువన టవర్స్, ఎస్.డి రోడ్, ప్యాట్నీ, సికింద్రాబాద్-03. ఆఫీస్ నెం. 66027014

గౌరవ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2 వారి సమక్షంలో
1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్.
ఓ.ఎ.నం.911 ఆఫ్ 2026.

వీరి మధ్య:
మెసర్స్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ప్రతినిధియైన దీని అధీకృత అధికారి ....దరఖాస్తుదారు
మరియు
శ్రీ వంగూరు గవాస్కర్ ....ప్రతివాదులు

టు,
(డి1) శ్రీ వంగూరు గవాస్కర్, తండ్రి రామారావు, ప్లాట్ నం.177, విష్ణు నగర్ కాలనీ, సన్‌రైజ్ హాస్పిటల్ వెనుక వైపు, మయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా-501505.

పత్రికా ప్రకటన రూపేనా సమ్మన్లు

ప్రతివాదుల నుండి 23.07.2026 నాటికి రూ.23,47,896.97 పై.లు (రూపాయలు ఇరువై మూడు లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల తొంబై ఆరు మరియు తొంబై ఏడు పైసలు మాత్రమే) లను రికవరీచేయుట కొరకు దరఖాస్తుదారు చేత దాఖలుచేయబడిన పై ఓ.ఎ. లో సమ్మన్లను దయచేసి స్వీకరించగలరు. పత్రికా ప్రకటన రూపేనా ప్రతివాదులుకు అనగా., మీకు గౌరవ ట్రిబ్యునల్ వారు సమ్మన్లు ఆదేశిస్తున్నారు. మరియు విషయం 15.12.2026న పోస్టుచేయబడినది.

చట్టం యొక్క సెక్షన్ 19 యొక్క సబ్-సెక్షన్ (4)తో అనుసరించి, ప్రతివాదులైన మీకు దిగువ విధంగా ఆదేశిస్తున్నారు:
1) కోరిన పరిహారం ఎందుకు మంజూరుచేయరాదో సమ్మన్లు బట్వాడా తేది నుండి ముప్పై రోజుల్లోగా షోకాజ్ కు;
2) దరఖాస్తు లేదా సెక్యూర్డ్ అసెస్ట్ యొక్క డిస్పోజింగ్ లేదా తో లావాదేవీల నుండి ఒరిజినల్ ఐన మీ నిషేధం యొక్క వరున సంఖ్య 3ఎ క్రింద దరఖాస్తుదారుచేత సూచించిన అసెట్స్ మరియు ఆస్తులు మినహా ఇతరత్రా ఆస్తులు లేదా అసెట్స్ వివరాలు తెలుపుటకు;
3) ఆస్తుల అటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్‌పోజల్ అట్టి ఇతర పెండింగ్;
4) ట్రిబ్యునల్ ముందస్తు ఆమోదం లేకుండా ఒరిజినల్ దరఖాస్తు యొక్క వరుస సంఖ్య 3ఎ క్రింద క్రియేటెడ్ మరియు/లేదా ఇతర అసెట్స్ మరియు సూచించిన ఆస్తులు లేదా డిస్‌క్లోజ్డ్ లో ఏదైతే సెక్యూరిటీ ఆసక్తి పై ఏదేని అక్సెస్‌లో సాధారణంగా వ్యాపారంచేయుట మినహా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా రూపాల ద్వారా మీరు బదిలీచేయలేరు.
5) అట్టి అసెట్స్ పై సెక్యూరిటీ ఇంటెరెస్ట్ నిర్వహించు బ్యాంకు లేదా ఆర్థిక సంస్థలుతో నిర్వహించు ఖాతాలో అట్టి అమ్మకపు ప్రక్రియలు మరియు వ్యాపారం యొక్క సాధారణ నిర్వహణ లో ఇతర అసెట్స్ మరియు ఆస్తుల యొక్క సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం ద్వారా రియలైజ్ అయిన అమ్మకపు ప్రక్రియల కొరకు ఖాతాకు మీకు ఉస్కారం ఉంటుంది.

మీరు 15.12.2026న ఉ॥ 10:30గం.లకు హాజరై కోరిన పరిహారం ఎందుకు మంజూరు చేయరాదో తెలుపుతూ సూచించినట్లు స్వయంగా లేదా అడ్వకేట్ ద్వారా డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, 1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001 వద్ద షోకాజ్ చేయగలరు.
విఫలంచెందిన విషయంలో దరఖాస్తును విచారించి మరియు మీ గైర్హాజరులో నిర్ణయం తీసుకోబడునని గమనించగలరు.
05 నవంబర్, 2026న ఈ ట్రిబ్యునల్ ముద్ర వేసి నా స్వహస్తాలతో ఇవ్వబడినది.

సం/- రిజిస్ట్రార్,
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2,
1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్.

గౌరవనీయ రికవరీ ట్రిబ్యునల్ -2 ముందు
18వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్
ఓ.ఎ. నెం. 887ఆఫ్ 2026
మధ్య, మెస్సర్స్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్. ప్రతినిధియైన దాని అధీకృత అధికారి ....దరకాస్తుదారు
మరియు
శ్రీ వి. అజయ్ రెడ్డి ... ప్రతివాది

టు,
డి1. శ్రీ వి. అజయ్ రెడ్డి తండ్రి వేణు, నివాసం ఫ్లాట్ నెం. 203, ఐఎస్ఎసి డ్రైవెన్ దగ్గర, డిఫెన్స్ కాలనీ, సైనిక్‌పురి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా తెలంగాణ-500094

పత్రిక ప్రచురణ ద్వారా సమాన్లు

23.07.2026 నాటికి ప్రతివాది నుండి రూ.34,69,440.60 పైసలు (రూపాయలు ముప్పై నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల నలభై మరియు అరవై పైసలు మాత్రమే) వసూలు కోసం దరకాస్తుదారు దాఖలు చేసిన ఓ.ఎ లోని సమాన్లను దయచేసి తీసుకోండి. గౌరవనీయులైన ట్రిబ్యునల్ పత్రికా ప్రకటన ద్వారా ఏకైక వ్యక్తి అనగా మీకు సమన్లు జారీ చేయాలని ఆదేశించింది. ఈ విషయాన్ని 15.12.2026 నాటకి వాయిదా వేసింది. యాక్ట్‌లోని సెక్షన్ 19 యొక్క సబ్ సెక్షన్ (4) ప్రకారం, ప్రతివాదులైన మీకు ఈక్రింది విధంగా అదేశించడమైనది.
1. కోరిన ఉపశమనాన్ని ఎందుకు మంజూరు చేయకూడదో సమాన్లు అందిన ముప్పై రోజుల లోపు తెలియజేయాలి.
2.అసలు దరఖాస్తులోని క్రమ సంఖ్య 3ఎ కింద దరఖాస్తుదారు పేర్కొన్న ఆస్తులు మరియు ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు లేదా ఆస్తుల వివరాలను వెల్లడించాలి.
3. ఆస్తుల జప్తుకోసం దరఖాస్తు విచారణ మరియు పరిష్కారం పెండింగ్‌లో ఉన్నప్పుడు, మీరు హామీగా ఉంచిన ఆస్తులు లేదా ఇతర వాటితో ఎటువంటి పనులు చేయరాదని, వాటిని పారవేదం చేయరాదని మిమ్మల్ని నిరోధించింది.
4. మీరు ట్రిబ్యునల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ కింద పేర్కొన్న ఆస్తులను అమ్మకం, తనాఖా పెట్టడం, వ్యాపారం చేయకూడదు.
5. మీరు వ్యాపార సాధారణ క్రమంలో హామీ ఇవ్వబడిన ఆస్తులు లేదా ఇతర ఆస్తుల అమ్మకంపు ద్వారా వచ్చిన రాబడి లెక్కలు చెప్పడానికి బాధ్యత వహించాలి. మరియు అస్తులపై సెక్యూరిటీ కలిగిన బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలలో నిర్వహించబడే ఖాతాలోనే అమ్మకపు రాబడులను జమ చేయాలి.
మీరు కోరిన ఉపశమనాన్ని ఎందుకు మంజూరు చేయకూడదో 15.12.2026 తేదీన ఉదయం: 10:30 గంటలకు డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్-2, 1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్ హైదరాబాద్-500001 వద్ద, స్వయంగా లేదా తగు సూచనలు కలిగిన న్యాయవాది ద్వారా గాని కారణం చూపవలసిందిగా ఇందుమూలంగా మీకు ఆజ్ఞాపిస్తున్నాము.
గమనిక: మీరు హాజరు కానట్లయితే, గైర్హాజరుతోనే దరఖాస్తు విచారించి నిర్ణయం తీసుకోబడుతుంది.
05 నవబర్ 2026 న నా చేత, ట్రిబ్యునల్ ముద్ర క్రింద ఇవ్వబడింది.

రిజిస్ట్రార్
డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్-2
1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్ హైదరాబాద్

గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం

- టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ చక్రపాణి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులకు తెలంగాణ అనుకూలమని దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) డైరెక్టర్ సీహెచ్. చక్రపాణి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయం మింట్ కాంపౌండ్‌లో మీడియాతో మాట్లాడుతూ పరిశ్రమలకు అనుకూలమైన విధానాలను అమలు చేయడం ద్వారా మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో విద్యుత్ రంగంలో చోటుచేసుకోనున్న మార్పులను ముందుగానే అంచనా వేసి, సోలార్, బ్యాటరీ తయారీ, ఎనర్జీ స్టోరేజ్ సాంకేతికతల్లో తెలంగాణను దేశంలోనే కీలక పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. గతంలో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాల నిబంధనలను గౌరవించడం పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. 2015లో ప్రవేశపెట్టిన సోలార్ పాలసీ కింద 25 సంవత్సరాల కాలానికి విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు కుదుర్చుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, అప్పట్లో యూనిట్‌కు సుమారు రూ.7 నుంచి రూ.15 వరకు టారిఫ్‌లతో ఒప్పందాలు జరిగినట్టు వివరించారు. ప్రస్తుతం మార్కెట్‌లో తక్కువ ధరలకు విద్యుత్ లభిస్తున్నప్పటికీ, చట్టబద్ధమైన ఒప్పందాల నిబంధనలను గౌరవించడం పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక భరోసాను కల్పిస్తుందని అన్నారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్-2026' ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామిక సంస్థలు, సాంకేతిక నిపుణులు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు తెలంగాణలోని అవకాశాలను పరిచయం చేసే వేదిక లభించనుందని తెలిపారు. ముఖ్యంగా సోలార్ ప్యానెల్ తయారీ, బ్యాటరీ సెల్ తయారీ, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థలు, బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, హైబ్రిడ్ ఇన్వర్టర్లు, బ్యాటరీ రీసైక్లింగ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలు ముందుకు రావాలని ఆయన ఆహ్వానించారు.

బహిరంగ ప్రకటన

M/s వాసవి గ్రూప్ LLP సంస్థ ద్వారా 'వాసవి సరోవర్' పేరుతో అభివృద్ధి చేయబడుతున్న ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటన విడుదల చేయడమైనది. ఇది మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కూకట్‌పల్లి మండలం, మూసాపేట (గ్రామం) పరిధిలోని సర్వే నెం.లు 49/A, 50A&B, 51A,B,C&D, 52 A,B&D, 53 A&B, 54/A,B,C,D,E&G, 55A&B, 56A&B, 57A&B, 66, 67, 68A&B, 69, 70, 73, 76, 77, 78 A&C, 78 D&B, 79, 82, 83, 85, 86, 87/A,B&C, 88/B,C,D&E, 89/A,B,C,D&E, 90, 91 & 99/Aలలో కలదు. దీనికి రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా ప్రాధికార సంస్థ (SEIA) నుండి పర్యావరణ అనుమతి లభించిందని ఇందుమూలముగా తెలియజేయడమైనది. EC గుర్తింపు సంఖ్య EC23B039TG197763, తేదీ: 20-04-2023, ఫైల్ నంబర్: SIA/TG/INFRA2/417507/2023.
M/s వాసవి గ్రూప్ LLP తరపున
అభిషేక్ చందా
డిసిగ్నేటెడ్ పార్ట్‌నర్

రాణించిన తిలక్, జురెల్

భారత్-ఏ, న్యూజిలాండ్-ఏ అనధికార టెస్టు



లింకన్ (న్యూజిలాండ్) :

న్యూజిలాండ్-ఏతో మూడో అనధికార టెస్టులో భారత్-ఏ బ్యాటర్లు తిలక్ వర్మ (81 నాటౌట్, 164 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), ధ్రువ్ జురెల్ (71, 95 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో రాణించారు. మిడిల్ ఆర్డర్‌లో కెప్టెన్ జురెల్, తిలక్‌లు విలువైన ఇన్నింగ్స్‌లకు తోడు లోయర్ మిడిల్ ఆర్డర్‌లో వాషింగ్టన్ సుందర్ (50 నాటౌట్, 107 బంతుల్లో 2 ఫోర్లు) అజేయ అర్ధ సెంచరీతో మెరిశాడు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (102), సాయి సుదర్శన్ (88) సైతం రాణించగా భారత్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 146 ఓవర్లలో 464/5 పరుగులకు ఇన్నింగ్స్‌ను డిక్లరేషన్ ప్రకటించింది. న్యూజిలాండ్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 14 ఓవర్లలో 36/2తో నిలిచింది. ఓపెనర్లు మారయు (0), హీపే (19)లను ప్రసిద్ కృష్ణ (2/12) సాగనంపాడు. న్యూజిలాండ్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 428 పరుగుల వెనుకంజలో కొనసాగుతోంది. వర్షం కారణంగా మూడో రోజ ఆట రద్దు కాగా.. మూడో అనధికార టెస్టులో నేడు ఆఖరు రోజు.

ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్

(CIN: L34100TG2000PLC035451)
Registered office: S-22, 3rd Floor, Technocrat Industrial Estate, Balanagar, Hyderabad - 500037, Telangana;
Tel:040-46989999, Email ID: Info@olectra.com - www.olectra.com

30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు ఆరు నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

రూ.లక్షల్లో

వివరాలు	స్టాండ్అలోన్						కన్సాలిడేటెడ్					
	ముగిసిన త్రైమాసికం 30.09.2026 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2026 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2025 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 6 నెలలు 30.09.2026 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 6 నెలలు 30.09.2025 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2026 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 30.09.2026 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2026 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2025 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 6 నెలలు 30.09.2026 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 6 నెలలు 30.09.2025 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2026 (ఆడిట్‌చేసినవి)
కార్యకలాపాల నుండి పూర్తి ఆదాయం	67,737.31	56,664.40	64,700.89	1,24,401.71	98,460.61	2,27,422.75	68,701.14	57,550.64	65,662.34	1,26,251.78	1,00,384.69	2,31,216.78
కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	7,149.06	3,152.43	7,134.47	10,301.49	10,145.98	23,714.41	7,273.80	3,469.05	6,845.69	10,742.85	10,225.64	24,614.28
పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటెంల తరువాత)	7,149.06	3,152.43	7,134.47	10,301.49	10,145.98	23,714.41	7,273.80	3,469.05	6,845.69	10,742.85	10,225.64	24,614.28
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెం తరువాత)	5,092.19	2,319.43	5,278.05	7,411.62	7,517.19	17,289.25	5,212.22	2,666.32	4,943.31	7,878.54	7,546.08	17,952.89
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (సమీకృత లాభం/(నష్టం)(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	5,086.70	2,319.43	5,347.82	7,406.13	7,586.96	17,339.01	5,206.73	2,666.32	5,013.08	7,873.05	7,615.85	18,030.34
ఈక్విటీ వాటా మూలధనం	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23	3,283.23
ఇతర ఈక్విటీ	-	-	-	-	-	1,19,290.40	-	-	-	-	-	1,19,475.02
వాటా ఒక్కొంటికి రాబడి (రూ.4/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన కార్యకలాపాల కొరకు)												
బేసిక్:	6.20	2.83	6.43	9.03	9.16	21.06	6.45	3.16	6.04	9.61	9.21	21.62
డైల్యూటెడ్:	6.20	2.83	6.43	9.03	9.16	21.06	6.45	3.16	6.04	9.61	9.21	21.62

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశంపై విధంగా ఉన్నది. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి(ల) వెబ్‌సైట్లు: www.bseindia.com మరియు www.nseindia.com మరియు లిస్టెడ్ ఎంటిటీ: (www.olectra.com) పై అందుబాటులో ఉంటాయి. ఈ సమాచారాన్ని దిగువ ఇచ్చిన క్యూఆర్ కోడ్‌ను స్కానింగ్‌చేయుట ద్వారా పొందవచ్చును.

తేదీ: 09-11-2026
ప్రదేశం: హైదరాబాద్

ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ కొరకు
సం/-
పి.హనుమాన్ ప్రసాద్
వైస్ ప్రెసిడెంట్-కంపెనీ సెక్రటరీ & లీగల్